


18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**గ్రేటర్ హైదరాబాద్**





శనివారం 1 ఫిబ్రవరి 2025 పేజీలు 8


## ఉస్మానియా నూతన ఆస్పత్రికి
# సీఎం శంకుస్థాపన

- గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం
- 2 వేల పడకల సామర్థ్యంతో ఆస్పత్రి నిర్మాణానికి నిర్ణయం
- 14 అంతస్తుల్లో ఆస్పత్రి భవన నిర్మాణం
- అత్యాధునిక వైద్య సాకర్యాలతో 30 విభాగాలలో వైద్య సేవలు
- రోబోటిక్ సర్జరీలు చేసేలా సాకర్యాలు



వివరాలు మెయిన్ పేజీల్లో

## వాకథాన్ ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్, మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2025 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఐమాక్స్ థియేటర్ ప్రక్కనగల పార్కింగ్ ప్రాంతంలో "వాకథాన్" కార్యక్రమాన్ని జెండా ఊపి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. కార్యక్రమం లో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కంటెస్టడ్ ఎమ్మెల్యే పి విజయ రెడ్డి ఐమాక్స్ థియేటర్ పక్కన గల పార్కింగ్ ప్రాంతం నుండి నెక్లెస్ రోడ్డు వరకు "వాకథాన్" నిర్వహించారు. కార్యక్రమంలో రోడ్డు రవాణా శాఖ అధికారులు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి

### ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్: సనత్ నగర్ నియోజకవర్గంలో రహదారులను అభివృద్ధి చేస్తున్నామని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.అమీర్ పేట డివిజనులోని కుమ్మరి బస్తీలో రూ.30లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్డు పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు.అనంతరం బస్తీలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014కు ముందు నియోజకవర్గంలో సరైన రోడ్లు ఉండేవి కాదన్నారు.డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేదన్నారు.తాను వచ్చిన తర్వాతనే డ్రైనేజీ వ్యవస్థను ఎంతో అభివృద్ధి చేశామన్నారు.రోడ్లను అభివృద్ధి చేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి వాహనదారుల ఇబ్బందులను తొలగించామన్నారు.తాను నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.రేణుకానగర్ లో జనావాసాల మధ్య ఉన్న గ్యాస్ గోదాం తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కాలనీవాసులు ఇటీవల కోరారు.గోదాం ఆవరణలో ఇటీవలనే చిన్న అగ్నిప్రమాదం చోటు చేసుకుందని,సకాలంలో అప్రమత్తమవడం వలన పెను ప్రమాదం తప్పిందని



చెప్పారు. దానిపై స్పందిస్తూ ఇప్పటికే జిహెచ్ఎంసీ కమిషనర్ కు లేఖ కూడా వ్రాయడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు.వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు గ్యాస్ గోదాం తరలించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఈఈ వెంకటేశ్వర్లు,డీఈ వాసు దేవరెడ్డి,వాటర్ వర్క్స్ జీఎం హరి శంకర్,స్ట్రీట్ లైట్ డీఈ కిరణ్మయి,ఎలెక్ట్రికల్ ఏఈ మౌనిక, బిఆర్ఎస్ పార్టీ అమీర్ పేట డివిజన్ ప్రధాన కార్యదర్శి నామన సంతోష్ మణి కుమార్,నాయకులు అశోక్ యాదవ్,ప్రవీణ్ రెడ్డి,ఉత్తమ్ సింగ్ రాజ్ పురోహిత్,కూతురు నర్సింహ,గుడిగే శ్రీనివాస్ యాదవ్,సుమిత్ సింగ్,హరి సింగ్, లక్ష్మి,రాజేశ్వరి,రాణి కౌర్,అనిత,బస్తీ వాసులు టిల్లు,లక్ష్మణ్,శేఖర్ గౌడ్,అనిల్ యాదవ్,ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిబీఎం ఆసుపత్రి ప్రారంభోత్సవానికి
# పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::చంపాపేట్ లోని సిబీఎం ఆసుపత్రి ని ప్రారంభోత్సవానికి వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహా హాజరయ్యారు.మంత్రి విచ్చేసిన సమయంలో చంపాపేట్ నుండి కర్మాంఘాట్ వరకు ట్రాఫిక్ జామ్ కావడం జరిగింది.పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు చాలాసేపటి వరకు ఇబ్బందికి గురయ్యారు.ఆసుపత్రి ప్రారంభోత్సవం సామాన్య ప్రజల ప్రాణాలు కాపాడటానికా లేక వాహనదారులకు ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు ఆసుపత్రి ప్రారంభించారా అని వాహనదారులు ఆరోపించారు. సిబిఎం ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఆసుపత్రి సిబ్బంది ట్రాఫిక్ గురించి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోలేది బృందావన్ కాలనీవాసుల నివాసం ముందు చాలాసేపటి వరకు వాహనాలు నిలిపివేయడం అలాగే ఇంటికి బయటికి రాకపోకలు ఇబ్బందిగా మారాయని కాలనీవాసులు ఆరోపించారు.

## కాకతీయనగర్ జలమండలి సెక్షన్ కార్యాలయంలో ఘనంగా మహ్మద్ షకీల్ పదవీ విరమణ కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః కాకతీయనగర్ జల మండలి సెక్షన్ కార్యాలయంలో శుక్రవారం మహ్మద్ షకీల్ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథివగా జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు జి. రాంబాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎం. ఏల్లమయ్య,అసోసియేట్ ప్రెసిడెంట్ జి. లక్ష్మినారాయణలు పాల్గొని పదవీ విరమణ పొందిన మహ్మద్ షకీ ల్‌ను ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ శ్రీనివాస్,జమీల్ అహ్మద్,మహ్మద్ షకీల్,బి. కొమురయ్య, జి.ఎం. శ్రీనివాస్,కె. యాదగిరి, షేక్ దావూద్, మహ్మద్ ఇమ్రాన్,ఆంజనేయులు,నాగేష్,వెంకటేష్,వేణుగోపాల్,సయ్యద్ షబ్బీర్‌లు పాల్గొని మహ్మద్ షకీల్‌ను ఘనంగా సత్కరించారు.

---

## గోషామహల్ పోలీస్ స్టేడియంలో నూతన ఉస్మానియా ఆసుపత్రి భవన నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న నిలోఫర్ ఆసుపత్రి డా. రవికుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఉస్మానియా ఆసుపత్రిని గోషామహల్ పోలీస్ స్టేడియంలో నూతనంగా నిర్మిస్తున్న నేపథ్యంలో శుక్రవారం ఉదయం ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహలు విచ్చేసి,లాంఛనంగా భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టి,ప్రారంభించారు. నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ,వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి,నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎన్. రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

---

## కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులుగా గూడ ఐలయ్య గౌడ్



కొంపల్లి మేజర్ న్యూస్ : కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులుగా గూడ ఐలయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్ధం నగర్, శ్రీనివాస్ నగర్, ఎన్టీఆర్ నగర్ కల్లుగీత సహకార సంఘం ఎన్నికలు కో-ఆపరేటివ్ ఇన్స్పెక్టర్ ఎన్నికల నిర్వహణ అధికారి శ్రీకాంత్, హరిల పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులుగా గూడ ఐలయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా కె విటల్ గౌడ్, కార్యదర్శిగా డి సాయిల్ గౌడ్, డైరెక్టర్స్ గా పెద్ద బాల్ అంజన్ గౌడ్, పరకాల సత్యలక్ష్మిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ గత 27 సంవత్సరాల నుండి తనకు బాధ్యత కల్పిస్తూ నా మీద నమ్మకంతో తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్న మగ్ధం నగర్, శ్రీనివాస్ నగర్, ఎన్టీఆర్ నగర్ కల్లుగీత సహకార సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# వైద్య పరంపర సంస్థను సందర్శించిన: డాక్టర్ అభిన చంద్ర

### ఒడిశాకు చెందిన 4 వ సంవత్సర బిహెచ్‌ఎంఎస్ వైద్య విద్యార్థిని, విద్యార్థులు







హైదరాబాద్, మేజర్ న్యూస్ : డాక్టర్ అభిన చంద్ర హోమియోపతిక్ మెడికల్ కాలేజ్-హాస్పిటల్, భువనేశ్వర్, ఒడిశా నుండి డాక్టర్. ప్రియా సత్పతి, డాక్టర్ దేబాస్మిత దాస్ పర్యవేక్షణలో 4 వ సంవత్సర బిహెచ్‌ఎంఎస్ విద్యార్థులు హైదరాబాద్ గడ్డిఅన్నారంలో ఉన్న జాతీయ భారతీయ వైద్య పరంపర సంస్థను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా భారతీయ వైద్య విధానం గురించి, ఆయుష్ మంత్రిత్వ శాఖ సిసిఆర్‌ఎఎస్, ఈ సంస్థ, ఇతర భారత ప్రభుత్వ సంస్థ ఆయుష్ కార్యక్రమల గురించి ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి.పి ప్రసాద్ విద్యార్థులకు వివారించారు. ఆ తరువాత పరిశోధన అధికారి డాక్టర్ బిస్వో రంజన్ దాస్, (హెమియోపతి) హోమియోపతిలో సాహిత్య పరిశోధన దృఎక్పథాలపై సమాచారాన్ని, సంస్థ విజయాలను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అష్ఫాక్ అహ్మద్, డాక్టర్ . వి శ్రీదేవి, పీ. మురళి మనోహర్, (క్యూరేటర్) కె. శ్రీనివాసరావు లైబ్రేరియన్ పాల్గొన్నరు. డాక్టర్ సంతోష్ మానే ధన్యవాద సమర్పణ చేశారు. డాక్టర్ ప్రియా సత్పతి ,డాక్టర్ దేబాస్మిత దాస్, విద్యార్థులు అందరు గ్రంథాలయంలోని పురాతన గ్రంథాలు,సంగ్రహాలయంలోని తాళ పత్ర గ్రంథాలు, వైద్య చికిత్స చరిత్రకు సంబంధించిన ప్రదర్శనను తిలకించారు.

# కేసులను గుర్తించడం-పరిష్కరించడంలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికార సిబ్బందిని సత్కరించిన సి.పి. సి.వి.ఆనంద్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ఃహైదరాబాద్ సిటీ పోలీస -2024 సంవత్సరంలో మెగా రివార్డ్ కార్యక్రమాన్ని శుక్రవారం బంజారహిల్స్ రోడ్డు నెం.12లోని నగర పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పాల్గొన్నారు. 2024 సంవత్సంలో కేసులను గుర్తించడం,పరిష్కరించడంలో గణనీయమైన కృషి చేసిన 706 మంది అధికారులు/సిబ్బందిని గుర్తించారు. అందులో భాగంగా 6గురు అదనపు డి.సి.పి.లు,13 మంది ఏ.సి.పి.లు,73 మంది ఇన్‌స్పెక్టర్లు,83 ఎస్.ఐ.లు,12 ఎ.ఎస్.ఐ.లు,86 మంది హెడ్ కానిస్టేబుళ్లు,334 పోలీస కానిస్టేబుల్స్, 29 మంది హోమ్‌గార్డ్స్,64 మంది మినిస్టీరియల్ సిబ్బంది,ఆరుగురు అసిస్టెంట్ పబ్లిక ప్రాసిక్యూటర్లు తమకు అప్పగించిన విధులను ఎంతో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకుగాను నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మెగా అవార్డ్స్ పేరిట అవార్డులను అందజేశారు. 2024సంవత్సరానికిగాను సి.సి.ఎస్. విభాగంలో ఉత్తమ ధర్యాప్తు బృందం ఈ.ఓ.డబ్ల్యు. ఏ.సి.ఇ. వై. హరీష్‌కుమార్,ఇన్‌స్పెక్టర్ డి. రాంబాబు, ఎస్.ఐ.లు ఎస్. రవికుమార్, బి. జయంత్‌లకు నగర పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా ట్రోఫిని అందజేశారు. సైబర్ క్రైమ్స్‌లో,ఉత్తమ ధర్యాప్తు బృందానిక ఏంపికైన ఇన్‌స్పెక్టర్ కె. మధుసూదన్‌రావు,ఎస్.ఐ.లు కె. వెంకటేష్,సిహెచ్.మహిపాల్,ఏ. మాధవిలకు కమీషనర్ ట్రోఫిని అందజేశారు. ఈ ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న అహర్నిశలు కృషి చేస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన చెప్పారు. 80లక్షల జనాభాతో వివిధ రకాల నేరస్తులు,వరాందరికి న్యాయం చేయడం అసాధ్యమైన పని అయినప్పటికి మన పోలీసులు అందులో రాణిస్తున్నారని, మనం ప్రతి రోజు ఏదో ఇక బందోబస్తు/భద్రతా ఏర్పాట్లతో చాలా బిజీగా ఉంటారని,నగరంలో ఏప్పుడు ఏలాంటి నేరాలు జరిగినా ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించి కేసులను సత్వరమే పరిష్కరిస్తున్నామన్నారు. జటుగాకల్సి చేసిన ప్రయత్నాలవల్లనే హైదరాబాద్ సిటీ పోలీసులు ప్రశంసలు అందుకోవడంతోపాటు దేశంలోనే చెప్పుకోదగ్గ ఖ్యాతినిఆర్థిస్తున్నారని,మన పోలీసులు తమ విధులపట్ల అంంకితభావంతో అలుపెరుగని కృషి వల్లనే సమాజంలో శాంతి,ప్రశాంతతకు మార్గం సుగమం అయిందన్నారు. ఈకార్యక్రమంలో సి.సి.ఎస్. డి.డి. ఎన్. శ్వేత,సైబర్ క్రైమ్ డి.సి.పి. డి. కవితతోపాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఫిబ్రవరి 10వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరగబోయే శ్రీవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ బ్రహ్మోత్సవాలతో పాటు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత
శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం, అలాగే 14వ తారీఖున నిర్వహించబోయే రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ని కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేయమని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ధర్మకర్త ఠాగూర్ రాజేందర్ సింగ్, ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీరాములు గౌడ్, నల్ల లింగం గౌడ్, రత్నం మురళి గౌడ్, నార్ల కంటి శ్యాం కుర్మా, నక్క ప్రకాష్, కుంట వేణు ముదిరాజ్, రత్నం కిరణ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోండి

## మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ఎన్నికల సమయంలో ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీడీ నుంచి బీసీ ఏలోకి మారుస్తామన్న హామీతో పాటు ఇతర హామీలను తక్షణమే నెరవేర్చాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అమీర్పేట లో ని ఓ హెూటల్లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా బండ ప్రకాష్ ముదిరాజ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం, రాష్ట్ర నాయకులు తలారి మల్లేశం పెద్ది విజయ్ కుమార్ బల్ల సత్తయ్య నందుల వరలక్ష్మి యాదయ్య బొక్క శీను తదితరులు హాజరై ప్రసంగించారు. ముదిరాజ్ మహాసభ ఏర్పాటు, సాధించిన విజయాలు భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. 2009లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి తమ న్యాయమైన ఆకాంక్ష బి సి ఏ లోకి మార్చేందుకు జీవో నెంబర్ 15 తీసుకువచ్చారని తెలిపారు. కాగా కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ఆ కేసు సుప్రీంకోర్టు వరకు వెళ్లిందని చెప్పారు. సమగ్ర విచారణ అనంతరం సుప్రీంకోర్టు రాష్ట్ర పరిధిలోని ఈ సమస్యను పరిష్కరించుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. అప్పటి నుంచి సమస్య పరిష్కారం కోసం ఎదురుచూస్తున్నా ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ హామీ ఇచ్చినందునే తమ సామాజిక వర్గ ప్రజలు కాంగ్రెస్ కు మద్దతు పలికారని చెప్పారు. ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు యువత అవకాశాలు కోల్పోతుందని అన్నారు. కోకాపేటలో గత ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో నిర్మాణాలకు సైతం సహకరించాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నెలరోజుల పాటు ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ లకు వినతి పత్రాలు అందజేస్తామని చెప్పారు. రానున్న బడ్జెట్ సమావేశాలలో ఈ అంశంపై చట్టసభల్లో చర్చించాలని సీఎంకు విన్నవిస్తామని చెప్పారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోతే ప్రత్యక్ష కార్యచరణ రూపొందించుకొని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

# విమర్శలతోనే మంచి రచనలు ఆవిర్భవిస్తాయి - గ్రంథావిష్కరణ సభలో వక్తలు



హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : పాఠకుల్లో సాహిత్య అభిరుచిని పెంచి మంచి రచనలు రావడానికి దోహదం చేసే ప్రక్రియ విమర్శ అని వక్తలు అన్నారు.తెలంగాణ సారస్వత పరిషత్తు రూపొందించిన 'తెలుగు సాహిత్య విమర్శ–పర్యాలోచన' గ్రంథావిష్కరణ సభ శుక్రవారం పరిషత్తులోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో జరిగింది.ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ ముదిగంటి సుజాతా రెడ్డి గ్రంథాన్ని ఆవిష్కరించారు. అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ తెలుగు సాహిత్యం ఉన్నత ప్రమాణాలు సాధించడానికి దోహదపడే అనేక శిక్షణ శిబిరాలను సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్నదని అన్నారు. ఇటీవలి కాలంలో సాహిత్య విమర్శ పై నిర్వహించిన సాహిత్య విమర్శ అధ్యయన శిబిరంలో వక్తలు చేసిన ప్రసంగాలను వ్యాసాలుగా కూర్చి ఈ పుస్తకాన్ని అందిస్తున్నామని తెలిపారు. డాక్టర్ సుజాతా రెడ్డి మాట్లాడుతూ.. తెలుగులో కందుకూరి వీరేశలింగం మొట్టమొదట విమర్శ గ్రంథం రాశారని, తర్వాతి కాలంలో కట్టమంచి రామలింగారెడ్డి వంటి వారు ముందుకు నడిపారని ఆధునిక కాలంలో అనేక ధోరణులు సాహిత్య విమర్శలో చోటుచేసుకున్నాయని తెలిపారు.ప్రముఖ సాహితీవేత్తలు విమర్శకులు ఆచార్యులు ఎస్వీ రామారావు, మసన చెన్నప్ప,డాక్టర్ సుంకిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ డి. చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ వి. త్రివేణి, డాక్టర్ మారోజు దేవేంద్ర తమ ప్రసంగాలలో సాహిత్య విమర్శ చరిత్రను, వికాసాన్ని విపులంగా ప్రస్తావించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతోపన్యాసం చేశారు. ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ. సిల్మా నాయక్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

# బాధ్యతలు చేపట్టిన కమిషనర్ వసంతకు ఘన సన్మానం





జవహర్ నగర్ , మేజర్ న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ వసంతను శుక్రవారం మాజీ మేయర్ దొంతగాని శాంతికోటేష్ గౌడ్, మాజీ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు, నాయకులు కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్‌కు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. జవహర్ నగర్‌లో 28 డివిజన్‌లలో కోట్ల రుపాయలు నిధులను వెచ్చించి చాలా వరకు అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మిగిలి ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో మాజీ కార్పొరేటర్లు రాజ్‌కుమార్, గొడుగు వేణు, కుతాడి సాయి, నాయకులు సంగారెడ్డి మనోధర్‌రెడ్డి, మారగోని వెంకటేష్‌గౌడ్, చింతల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# బీఎస్ఎన్ఎల్ ఒటిటి ప్లే భాగస్వామ్యంతో మొబైల్ వినియోగదారుల కోసం బిటీవీ ప్రారంభం

హైదరాబాద్: మేజర్ న్యూస్బీ భారతదేశంలోని ప్రముఖ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్ అగ్రిగేటర్ అయిన ఒటిటి ప్లే సహకారంతో భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) బీఎస్ఎన్ఎల్ ఇంటర్‌టైన్‌మెంట్–ఒక వినూత్న ఇంటర్నెట్ టీవీ సేవను పరిచయం చేసింది. ఈ సేవ భారతదేశం అంతటా బీఎస్ఎన్ఎల్ మొబైల్ వినియోగదారులకు ప్రీమియం ఛానెల్‌లతో సహా 450o కంటే ఎక్కువ ప్రత్యక్ష టీవీ ఛానెల్‌లకు ఉచిత ప్రాప్యతను అందిస్తుంది. పాండిచ్చేరిలో పైలట్ ప్రారంభించిన తరువాత, బిటీవీ ఇప్పుడు దాని వినియోగదారులకు ప్రపంచ స్థాయి వినోదాన్ని అందించడానికి బీఎస్ఎన్ఎల్ యొక్క దృష్టిలో భాగంగా భారతదేశం పాన్‌గా ప్రారంభించబడుతోంది. బీఎస్ఎన్ఎల్ ఇంటర్‌టైన్‌మెంట్‌తో, బీఎస్ఎన్ఎల్ కస్టమర్లు భక్తిఫ్లిక్స్, షార్ట్‌ఫండ్లీ, కంచ లంక, స్టేజ్, ఓం టీవీ, ప్లేఫ్లిక్స్ , ఫాంకోడ్ , డిస్ట్రో, హుభోప్పర్ రన్ టివి వంటి ఒటిటి లను 450o లైవ్ టీవీ ఛానెల్‌లు, బ్లాక్‌బస్టర్ సినిమాలు మరియు వెబ్ సిరీస్‌లతో పాటు యాక్సెస్ చేయవచ్చు. లాంచ్ ఈవెంట్‌లో బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ జే.రవి మాట్లాడుతూ, "బిటీవీ తో, మా భాగస్వాముల ద్వారా, బీఎస్ఎన్ఎల్

ప్రతి కస్టమర్‌కు ప్రయాణంలో, 'ఎప్పుడైనా, ఎక్కడైనా' వినోదాన్ని ఉచితంగా యాక్సెస్ చేసే శక్తిని అందిస్తోంది. వారు ప్లాన్ చేస్తారు. బిటీవీ డిజిటల్ చేరికకు బీఎస్ఎన్ఎల్ యొక్క నిబద్ధతకు నిదర్శనం, ఈ సంచలనాత్మక సేవ ద్వారా విప్లవాత్మకమైన మొదటి టెలికాం సర్వీస్ ప్రొవైడర్‌లో బీఎస్ఎన్ఎల్ ఒకటి అవుతుంది.

# సమాజానికి మార్గదర్శకంగా ఆధ్యాత్మిక కేంద్రాలు

### -కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజానికి మార్గదర్శకంగా ఉండాలని సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.శ్రీ వాసవి మాత సాంస్కృతిక ఆధ్యాత్మిక ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వాసవి కన్యకాపరమేశ్వరి వార్షికోత్సవానికి ఆమె ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. అమ్మవారికి జరిపిన ప్రత్యేక పూజల్లో పాల్గొని కానుకలను సమర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో వ్యక్తి ధర్మ మార్గంలో నడుస్తాడన్నారు.సమాజంలో శాంతి నెలకొంటుందన్నారు.అటువంటి బోధనల ద్వారా ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజాన్ని నడిపించాలన్నారు.వాటి అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు.ఈ ఉత్సవంలో భక్తులు, నిర్వాహక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు, పెన్షనర్ల ఇళ్ల స్థలాల పంపిణీకి సహకరించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లిలో ఉద్యోగులు, పెన్షనర్లకు కేటాయించిన ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం సహకారంచి న్యాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమురెల్లి, కోశాధికారి జె.ప్రకాష్ రావు, ఉపాధ్యక్షురాలు ఎం. స్వర్ణకుమారి, సంయుక్త కార్యదర్శి కటకం జానకి, అబ్దుల్ సాదిక్ తదితరుల బృందం డాక్టర్ జి.చిన్నారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఇళ్ల స్థలాల విషయంలో తమకు జరిగిన అన్యాయాన్ని వివరించినట్లు చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వగా... ఇళ్లను నిర్మించుకోలేదనే నెపంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు లాక్కుని తీవ్ర అన్యాయానికి పాల్పడిందని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించి తమకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. దీనిపై రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## కమిషనర్ వసంతకు ఘన సన్మానం

జవహర్ నగర్ , మేజర్ న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎన్ వసంతను శుక్రవారం మాజీ మేయర్ దొంతగాని శాంతికోటేష్ గౌడ్, మాజీ డిప్యూటి మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు, నాయకులు కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్‌కు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. జవహర్ నగర్‌లో 28 డివిజన్‌లలో కోట్ల రుపాయలు నిధులను వెచ్చించి చాలా వరకు అభివృద్ధి పనులు పూర్తి చేశామని, మిగిలి ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

**PASSPORT MISSING**

I,Algane Naveen Goud S/o: Algane Surender Goud R/O. Flat No 202, P No 1-A JP Nagar, Bharath Nagar Colony, Moosapet. My pass port number M2127136. on 28/01/2025 while going to Office I lost my Indian Passport In my Residence. Any found pls call 8978600343

**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE , CITY CIVIL COURTS AT HYDERABAD**
**O.S.No. 613 OF 2024**

**Between:**
A.Sunitha and 2 others …. Plaintiffs
And
The Tahsildar ….Defendants
Nampally Mandal,Hyderabad and others

**NOTICE TO DEFENDANT NO.3**

3. All Concerned

Take notice that the above named Plaintiffs filed the above suit against defendants and the said case is posted to **07.02.2025** for your appearance either in person or through an Advocate, duly instructed by you otherwise the matter will be decided in your absence.

**(BY ORDER OF THE COURT)**

**K.V.JANARDHAN RAO**
**Advocate**
Plot No.9, Durganagar Colony,
Panjagutta, Hyderabad – 82.
**Counsel for the Plaintiffs**

# స్త్రీలకు ఆత్మగౌరవం అత్యంత విలువైనది :ఎమ్మెల్యే తలసాని



సనత్ నగర్,మేజర్ న్యూస్: స్త్రీలకు మానప్రాణాలతో పాటు ఆత్మగౌరవం కూడా అత్యంత విలువైనదని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సనత్ నగర్ డివిజన్ పరిధిలోని పారిశ్రామికవాడలో గల పబ్బా వీరాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం జరిగిన కన్యకాపరమేశ్వరి అమ్మవారి పూజలకు ఆయన హాజరయ్యారు.అమ్మవారి దర్శనం చేసుకొని కానుకలను సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన ఆత్మగౌరవం కోసం కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ చేశారన్నారు.వారి త్యాగం ప్రతిఒక్క స్త్రీకి ఆదర్శం కావాలన్నారు.వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు ఆర్యవైశ్యుల కులదేవతగా నిత్య పూజలను అందుకుంటుందని తెలిపారు.పూజల అనంతరం నిర్వాకులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కొలన్ లక్ష్మి,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి,నాయకులు శేఖర్,జమీర్, నోమాన్, పురుషోత్తం,వసీం,ఆర్యవైశ్య సంఘం నాయకులు యాదగిరి, చంద్రశేఖర్, కిలికిరి వెంకటేష్,పబ్బా భారతి తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ కార్పోరేషన్ కమిషనర్గా ఎన్ వసంత




జవహర్ నగర్, మేజర్న్యూస్ః 36 రోజులు జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్గా విధులు నిర్వర్తించిన డాకు నాయక్ను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు బదిలీ చేసినట్లు సమాచారం. ఆయన స్థానంలో అమన్గల్ పురపాలక సంఘం కమిషనర్గా పని చేస్తున్న ఎన్ వసంత జవహర్నగర్ మున్సిపల్ కార్పోరేషన్ (నగర పాలక సంస్థ) కమిషనర్గా నియమితులయ్యారు. శుక్రవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. కార్యలయానికి విచ్చేసిన కమిషనర్ వసంతకు మేనేజర్ నాగేష్ బాబు, ఆర్వో వెంకటేష్ , ఎల్లమ్మ, సిబ్బంది ఘన స్వాగతం పలికి పూల బోకేలు అందించి శాలువ కప్పి సన్మానం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... పరిశుభ్రతకు మారుపేరుగా జవహర్నగర్ కార్పోరేషన్ను తీర్చిదిద్దుతానని, పట్టణ అభివృద్ధికి శక్తి వంచనమేరకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికి అందేలా సిబ్బంది పని చేయాలని సూచించారు.



# ఘనంగా నక్క రమేష్ జన్మదిన వేడుకలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): అంబర్పేట్ సీనియర్ సిటిజెన్స్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో నక్క రమేష్ పుట్టినరోజును ఆయన స్వగృహంలో స్నేహితులందరూ కలిసి ఘనంగా జన్మదిన వేడుకలునిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు శాలువా కప్పి సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రమేష్ తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల సమక్షంలో పుట్టినరోజు జరిగినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరుప్పల ఆంజనేయులు, పద్మ పాండురంగం, పయ్యావుల సత్తయ్య, దేవరుప్పుల విజయ్ కుమార్, దేవరుప్పల కుమార్, మల్లేష్ గౌడ్ హంశారాం , ఆర్టీసీ రాములు, గడమి సత్యనారాయణ, పూజారి సోమయ్య గౌడ్ పాల్గొన్నారు.

**అంబర్పేట్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో నక్క రమేష్ కు బర్త్డే విషెస్**



## ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటా

**- మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి**



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని రాజరాజేశ్వరీ కాలనీ, శివం హిల్స్ కాలనీ, పవనగిరి కాలనీ ఫేస్-3లో నిర్మిస్తున్న కొత్త సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నూతన ఎన్నో నెలల నుండి సాంక్షన్ అయ్యి పెండింగ్లో ఉన్న ఈ రోడ్డు పనులు ఇప్పుడు ప్రారంభించుకున్నామని, పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు. ఆయా కాలనీల్లో మిగిలి ఉన్న సీసీ రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమసంఘం సభ్యులు హరిప్రసాద్, మాధవ్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, నరసింహుడు, హరినాథ్ నేత, కొండ శ్రీనివాస్, కిరణ్రెడ్డి, ఎ.శ్రీనివాస్రెడ్డి, శ్రీను, రత్నాకర్రెడ్డి, బీజేపీ నాయకులు కొండల్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, కడారి యాదగిరి యాదవ్, శ్రీధర్ గౌడ్, శ్యామ్ సుందర్రెడ్డి, వెంకట్ రమణ గౌడ్, జయ తేజ, నవీన్రావు, పారంద సాయి, సాయిరామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలి

**పాలబిందెల శ్రీనివాస్**



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం బాచుపల్లి మండల డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్ ను సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకి ప్రతి ఒక్కరికి అందాలన్నారు. అలాగే మున్సిపల్, రెవిన్యూ అధికారులు అందించే విధంగా వారు చూడాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రజా పాలనలో ప్రకటించిన లిస్టులో అనేక అవకతవకలు జరిగాయని ఇళ్ళు ఉన్న వారికే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పేరు వచ్చిందని, ఇళ్ళు లేని పేద ప్రజల పేరు లిస్టులో రాలేదని తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. వెంటనే అర్హులైన పేద ప్రజలకి సంక్షేమ పథకాలు అందాలని లేని పక్షంలో పేద ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించి, మున్సిపల్ తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్'ను సద్వినియోగం చేసుకోండి

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడు తున్న నిరుపేదలు 'సీఎంఆర్ఎఫ్' ను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసు కున్న గౌతంనగర్ డివిజన్ కు చెందిన పలు వురు బాధితులకు మంజూరైన చెక్కులను శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు సిఎంఆర్ఎఫ్ ద్వారా మెరుగైన వైద్య చికిత్స లభించే అవకాశం ఉందన్నారు. అర్హులైన పేదలు సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు - సీఎస్.రెడ్డి



రహ్మత్నగర్, మేజర్ న్యూస్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన నాటి నుండి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో భాగంగా లబ్ధి దారులకు సకాలంలో చెక్కులను అంద జేయడం జరు గుతుం దని రహ్మత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకంలో భాగంగా డివిజన్కు చెందిన ఇద్దరికి మెరుగైన చికాత్స నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులు, ఎల్ఓసీ లెటర్లను సీఎన్.రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం సీఎన్.రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా పేద,మధ్య తరగతి ప్రజలకు చికిత్స నిమిత్తం ఎలాంటి ఇబ్బందులు కలగకుండ ఉండాలన్న తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు సంభంధిత శాఖ అధికారులు ఎల్ఓసీ లెటర్లను సకాలంలో లబ్ధిదారులకు అందజేయడానికి చర్యలను ముమ్మరం చేశారని తెలుపుతూ ఇందులో భాగంగా నేడు డివిజన్కు చెందిన సంకలపురం శ్రీనివాసులు 55 వెయిలు, జే.శ్రీనివాస్కు 75 వెయిల రూపాయల విలువగల చెక్కులను అందజేయడం జరిగిందని సీఎన్.రెడ్డి తెలిపారు.

## ఆర్వి మహేందర్ కుమార్ ముందస్తు నిర్బంధం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ గోషామాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆర్ వి మహేందర్ కుమార్ ను శుక్రవారం సుల్తాన్ బజార్ పోలీస్ స్టేషన్ లో ముందస్తుగా నిర్బంధించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోషామహల్ పోలీస్ స్టేడియం లో నూతన ఉస్మానియా ఆసు పత్రికి శంకుస్థాపన చేస్తున్న నేప థ్యంలో ఆయనను నిర్బంధిం చారు. ఈ సందర్భంగా మహేందర్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్బంధాలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రజలు స్వేచ్ఛగా నిరసనలను తెలిపే హక్కును, పోలీసులతో హరించి వేస్తున్నారని ఆగ్రహించారు. ప్రజల అభిష్టానికి వ్యతిరేకంగా ఆసుపత్రి నిర్మాణానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు. ప్రజల కోరికకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# ఆడబిడ్డకు..తులం బంగారం ఎప్పుడు ఇస్తారు...సీఎం గారూ...?



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలలో భాగంగా కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ లబ్దిదారులైన తెలంగాణ ఆడబిడ్డలకు...తులం బంగారం ఎప్పుడు ఇస్తారు...సీఎం గారూ...? అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న

## -కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ

లబ్దిదారులకు మంజూ రైన చెక్కులను శుక్రవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరే టర్లు, మండలాధికారితో కలిసి పంపిణీ చేశా రు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ..బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్దన్నగా, పెద్దమన సుతో కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకా లు విజయవంతంగా కొనసాగించారని తెలి పారు. పేదింటి ఆడపిల్లల వివాహ సంధర్భం గా ప్రభుత్వం తరపున రూ 1 లక్ష ఆర్థిక సహాయం అందచేశారని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం కొనసాగిస్తామ ని, తులం బంగారం అదనంగా ఆడబిడ్డ పెళ్ళి కానుకగా అందచేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి, తమ ప్రభుత్వ హయాంలో తక్షణమే నెరవేర్చాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో మౌలాలి, నేరేడ్ మెట్, గౌతంనగర్, మల్కాజి గిరి డివిజన్ ల కార్పోరేటర్లు గున్నాల సునీత శేఖర్ యాదవ్ , కొత్తపల్లి మీనారెడ్డి, మేకల సునీత యాదవ్, శ్రవణ్ కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురామ్ రెడ్డి, మురుగేశ్, మేకల రాముయాదవ్, భాగ్యానంద్ రావు, కరంచం ద్, జగధీష్ గౌడ్ పాల్గొన్నారు

# సామాజిక హక్కులను అనుసరిస్తూ ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలి

- సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలి
- శ్రీ గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్
- పదవీ బాధ్యతలు పూర్తయిన రమావత్ కళ్యాణ్ నాయక్‌కు సూర్య నాయక్ శుభాకాంక్షలు – శాలువాతో సత్కారం

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃసామాజిక హక్కులను అనుసరిస్తు ప్రతొఒక్కరు సేవా భావం కల్గి ఉండాల్సిన అవసరం ఉందని,అందులో భాగంగా సమాజ సేవలో భాగస్వాములై సమాజాభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందించాలని శ్రీ గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ ఆకాంక్షించారు. ఇంజాపూర్ బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐదు సంవత్సరాలు నిత్యం ప్రజల మద్యలో ఉంటు ప్రజా సేవా కార్యక్రమాల్లో పాల్గొని తమ వంతు సేవలు అందించి పదవీ బాధ్యతలు పూర్తి చేసుకొని అభివృద్ధి కార్యక్రమాల్లో బాసటగా నిలిచిన రమావత్ కళ్యాణ్ నాయక్ సన్మాన కార్యక్రమంలో శ్రీ గాయత్రినగర్ కాలనీ అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ పాల్గొని కళ్యాణ్ నాయక్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్య నాయక్ మాట్లాడుతూ సామాజిక హక్కులను అనుసరిస్తు సమాజ హితం కోసం తన వంతు సేవలు అందించడంలో కళ్యాణ్ నాయక్ పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. సమాజ సేవలో భాగస్వాములై సమాజాభివృద్ధికి తమ వంతు



తోడ్పాటు అందించిన కళ్యాణ్ నాయక్ రాబోయే రోజుల్లో ప్రజా సంక్షేమానికి మరింత తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, అధ్యక్షులు కిషన్‌సింగ్ నాయక్, ఉపాధ్యక్షులు జేత్యనాయక్, కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ రాజ్‌కుమార్ నాయక్, లాల్‌సింగ్ నాయక్, శ్రీను నాయక్, హేమలాల్‌నాయక్, క్రిష్ణనాయక్, ఇంజాపూర్ బంజార వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# గుర్రపు డెక్కను కార్మికుల చేత తీయించడం దుర్మార్గమైన చర్య : వి.ఎస్.బోస్



నాచారం, మేజర్న్యూస్ : నాచారం ఎర్రకుంట చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను యాంత్రిక పద్ధతిలో జేసీబీ ద్వారా తొలగించాలని కార్మికుల చేత తీయించడం దుర్మార్గమైన చర్య అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్ తెలిపారు. నాచారం ఎర్రకుంట చెరువును సీపీఐ బృందం పర్యటించి ఔట్ సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వి.ఎస్.బోస్ మాట్లాడుతు జిహెచ్‌ఎంసీ అధికారులు కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి కనపరుస్తున్నారని తెలిపారు. యంత్రాలతో చేయించే పనిని కార్మికులతో చేయించడం వలన కార్మికులు



అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. గుర్రపు డెక్క తొలగించే క్రమంలో చెరువులో చనిపోయిన జంతువుల కలేబరాలు, పాములు ఉండడం వలన కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హెచ్‌ఎంటినగర్ చెరువులో గుర్రపు డెక్కను జేసీబీతో తొలగించడం జరిగిందని తెలిపారు. జేసీబీ యంత్రంతో ఎర్రకుంట చెరువులో గుర్రపు డెక్కను తొలగించాలని డిమాండ్ చేశారు. ఎంటమాటజీ అధికారులు కార్మికుల విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి కనపర్చవద్దని సానుకూల పద్ధతిలో కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్‌రావు, కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, సీపీఐ నాచారం డివిజన్ కార్యదర్శి కృపాకర్, మురళీ తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్‌ఎంసి బడ్జెట్ పై చర్చ నిర్వహించాలని అడిషనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ జిహెచ్‌ఎంసి కౌన్సిల్ మీటింగ్లో ఎటువంటి చర్చ జరపకుండా బడ్జెట్ ని ఆమోదించడంపై జిహెచ్‌ఎంసి కమిషనర్ కు తన తోటి కార్పొరేటర్లతో ఫిర్యాదు చేయడానికి వెళ్లగా అక్కడ కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయక్ కు వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత ఏడాది బడ్జెట్లో ఖర్చు చేసిన నిధులపై ఈ ఏడాది బడ్జెట్లో కేటాయించిన నిధులపై ఎటువంటి చర్చ లేకుండా బడ్జెట్ ని ఆమోదించడం ప్రజా సమస్యలపై మాట్లాడినందుకు బిఆర్ఎస్ కార్పొరేటర్ అందరిని అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని , మరొకసారి బడ్జెట్ పై చర్చ నిర్వహించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు అని అన్నారు.

# యువత గంజాయి మత్తులో పడడం చాలా బాధాకరంగా ఉంది : ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చాకచక్యంతో గంజాయి విక్రయ దారులను పట్టుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ పోలీస్ లకు కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అభినందనలు తెలియజేశారు. ప్రచారమాధ్యమాల ద్వారా తెలిసిన సమాచారం ప్రకారం సుమారు 2 లక్షల విలువచేసే 24 కేజీల గంజాయి చాక్లెట్లను రాజస్థాన్ నుండి కూకట్ పల్లి ప్రాంతమునకు అక్రమంగా తీసుకుని వస్తున్న ఉత్తర్ ప్రదేశ్ వాసిని అరెస్టు చేసినందుకు అభినందించారు. ఇటీవల కూకట్ పల్లి నియోజకవర్గంలో అధికంగా గంజాయి విక్రయం జరుగుతుందని వార్తలు వచ్చాయి. పాఠశాల దశలోనే యువత గంజాయి మత్తులో పడడం చాలా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు , యువత భవిష్యత్తు యమగండంగా మారుతుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను , పాఠశాలలు కాలేజీల ఉపాధ్యాయులు తమ విద్యార్థులను జాగ్రత్తగా గమనిస్తుండాలని అన్నారు. ముఖ్యంగా హాస్టల్ నిర్వాహకులు తమ హాస్టల్లో ఉంటున్న యువతీ , యువకులను పరిశీలిస్తుండాలని అన్నారు. నేటి యువత రేపటి దేశ భవిష్యత్తు అని యువత భవిష్యత్ కాపాడుట తల్లిదండ్రుల తో పాటు ప్రజలందరిదీ అని గంజాయి సేవించిన విక్రయించిన వారిపై పోలీసు అధికారులు కఠిన చర్య తీసుకోవాలని ప్రేమ కుమార్ కోరారు.

# బీఆర్ఆర్ స్కూల్ టీచర్ వెంకటలక్ష్మి ఉద్యోగ విరమణ

## పనిచేస్తున్న పాఠశాలకు రూ.1లక్ష విరాళం అందించి సహృదయతను చాటుకున్న టీచర్!



ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃబీఆర్ఆర్ గర్ల్స్ హైస్కూల్(బూర్గుల రామకృష్ణారావు బాలికోన్నత పాఠశాల ) తెలుగు టీచర్ ఏ.వెంకటలక్ష్మి విరమణ చేసారు. ఆమె 38యేళ్ళ ఉపాధ్యాయురాలుగా పనిచేసారు. 19యేళ్ళుగా బీఆర్ఆర్ పాఠశాలలో తెలుగు పండిట్‌గా బాధ్యతలు నిర్వహించారు. శుక్రవారం పదవీవిరమణ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల అభివృద్ధికి టీచర్ వెంకటలక్ష్మి రూ. 1లక్ష విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జీటీ జ్యోతి, కరస్పాండెంట్ మంజులాదేవి, ఆనందగౌరి, సరోజినిరెడ్డి, నివేదిత కుమార్ ,స్టాఫ్ పాల్గొన్నారు. టీచర్ వెంకటలక్ష్మి తన మాతృమూర్తి కమలాదేవి, అత్తమామలు బి.హనుమంతరావు–రుక్మిణి దంపతులు తన గురువు లీలాకుమారి జ్ఞాపకార్థం రూ.లక్ష పాఠశాల అభివృద్ధికి ఆమె విరాళం అందించి తన దాతృత్వం చాటుకున్నారు. ఈమేరకు రూ. 1లక్ష చెక్కును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీటీ జ్యోతికి అందించారు. ఉద్యోగవిరమణ చేసిన టీచర్ వెంకటలక్ష్మిని పాఠశాల ఉపాధ్యాయబృందం , విద్యార్థినులు ఘనంగా సత్కరించారు. టీచర్ వెంకటలక్ష్మి విద్యార్థినులను ఓ తల్లిలా ఆదరించి బోధన చేసిన తీరును విద్యార్థినులు గుర్తుచేసుకుని భోరున విలపించడం అందరి హృదయాల్లో ఆర్ద్రత నింపింది. ఈ కార్యక్రమంలో టీచర్ వెంకటలక్ష్మి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



# నేడు గానసభలో రాగరాగిణి 18వ వార్షికోత్సవం



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః రాగరాగిణి సంస్థ 18వ వార్షికోత్సవం నేడు ఫిబ్రవరి1న శనివారం సా. 6గం.లకు త్యాగరాయగానసభలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సంగీత విద్వాంసురాలు డా.వై.రమాప్రభను ఆత్మీయ సత్కారం చేయనున్నారు. శ్రీత్యాగరాజ పంచరత్నకీర్తనల గానం రమాప్రభ శిష్యబృందంచే నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా దూరదర్శన్‌కేంద్రం పూర్వ డైరెక్టర్ డా.పాలకుర్తి మధుసూదన్‌రావు, భీమన్నసాహితీనిధి అధ్యక్షురాలు హైమవతి భీమన్న(సభాధ్యక్షులు), మహతి వీణా విద్యాలయ వ్యవస్థాపకులు మైథిలి కిడాంబి(విశిష్ట అతిథి)గా హాజరవుతున్నారు. ఈమేరకు రాగరాగిణి వ్యవస్థాపకలు ఎంవీ రమణకుమారి, ఎంవీ సుబ్బలక్ష్మిలు ఓ ప్రకటనలో తెలిపారు.


## ఆత్మీయతకు, అనురాగానికి నిలువెత్తు నిదర్శనం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్త్రీలోని ఆత్మీయతకు, అనురాగానికి, సౌమ్యానికి, త్యాగగుణానికి, పవిత్రతకు నిలువెత్తు నిదర్శనం వాసవీ కన్యకా పరమేశ్వరి అని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పేర్కొన్నారు. శుక్రవారం 125 గాజులరామారం డివిజన్ గాజులరామారం గ్రామం నందు షాపూర్ నగర్, గాజుల రామారం ఆర్యవైశ్య సంఘంల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆత్మార్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దయతో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్,చెట్ల వెంకటేష్, చిన్న చౌదరి, చందు సుంకరి, వహీద్, వెంకటేష్, బద్రి, నారాయణ, గౌస్, ప్రసాద్, గాజులరామారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు పవన్ గుప్తా,శేకర్, ప్రభాకర్, జగదీష్, సంతోష్, హర్ష, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ ప్లాట్‌లను కమర్షియల్‌గా మారుస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లో గ్రామపంచాయతీ మున్సిపల్ అనుమతులతో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కట్టిన అపార్ట్మెంట్లలో కొంత మంది ఫ్లాట్ ఓనర్స్ మున్సిపల్ శాఖ అనుమతులు లేకుండా బిల్డింగ్ కోడ్ రూల్స్ 2016 కి విరుద్ధంగా రెసిడెన్షియల్ ఫ్లాట్ లని కమర్షియల్ గా మారుస్తున్నారని, అలాంటి వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం అయన మాట్లాడుతూ ప్రజలు బ్యాంకు లోన్ల ద్వారా రూపాయి రూపాయి కూడా పెట్టుకుని రెసిడెన్షియల్ అపార్ట్మెంట్లలో ఇళ్లు కొనుక్కొని ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కొంతమంది ఇంటి యజమానులు షావులుగా మార్పు చేసి కమర్షియల్ యాక్టివిటీస్ కోసం వాడుతున్నారని, ఈ అక్రమాలపై మున్సిపల్ అధికారులకు అవగాహన ఉన్నప్పటికీ పర్యవేక్షించి చర్యలు తీసుకోవడంలో విఫల అవ్వడం వల్ల కొంత మంది యజమానులు వారి ఫ్లాట్ లని కమర్షియల్ గా షావులుగా మార్చుకోవడం తంతుగా మారిందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రగతి నగర్లో రెసిడెన్షియల్ అపార్ట్మెంట్లని కమర్షియల్ గా మారుస్తున్న యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ ప్రగతి నగర్ యూనిట్ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రజలు పన్నులు కడుతున్న చట్టపరమైన పరిపాలన అందించడంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వైఫల్యం చెందిందన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ లో రెసిడెన్షియల్ బిల్డింగ్స్ ఎన్ని ఉన్నాయో విచారణ జరిపి భవిష్యత్తులో రెసిడెన్షియల్ బిల్డింగ్స్ కమర్షియల్ గా



షావులుగా మార్చకుండా, ఒకవేళ అనుమతులు ఇవ్వాల్సి వస్తే ప్రస్తుతం ఉన్న ఆ అపార్ట్మెంట్ వాసులకు ఇబ్బందులు కలగకుండా, వారి అందరి ఆమోదంతో రోడ్ పైన ట్రాఫిక్ జాం ఇబ్బందులు తలెత్తకుండా తగిన పార్కింగ్ సదుపాయం కలిగిన వాటికి మాత్రమే నిబంధనల ప్రకారం అనుమతివ్వాలని కోరారు. నిబంధనలను పాటించని కమర్షియల్ నిర్మాణాలను పర్యవేక్షణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రజలకు సరైన పరిపాలన అందించాలని కోరారు.


## విద్యార్థులకు ఉపాధి అవకాశాలు ఇంకా మెరుగవుతాయి



బంజారాహిల్స్,మేజర్ న్యూస్ : అమెరికా యూనివర్సిటీలలో విద్యను అభ్యసిస్తున్న, విద్యను అభ్యసించాలనుకుంటున్న విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని ఉపాధి అవకాశాలు పెరుగుతాయని యుఎస్ కాన్సులేట్ పొలిటికల్ అండ్ ఎకనామిక్ అడ్వైజర్ ఫ్రాంక్ టెలుటో అన్నారు. బంజారా హిల్స్ లోని హయత్ ప్లేస్ హోటల్లో గ్లోబల్ ట్రీ సంస్థ ఆధ్వర్యంలో అమెరికా ఎడ్యుకేషన్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఫ్రాంక్ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రంప్ అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత కొత్తగా వచ్చిన నిబంధనలు ఏమీ లేవని పాత నిబంధనలు అమలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు క్యాంపస్ లోపల వచ్చే పార్ట్ టైం ఉద్యోగాలు లీగల్ అని, క్యాంపస్ బయట చేసే ఉద్యోగాలు లీగల్ కాదని ఈ నిబంధనను మాత్రమే కఠిన తరం చేస్తున్నారని అన్నారు.విద్యార్థులకు సంబంధించిన ఎఫ్ఎన్, ఓపీటీ, సీపీటీ వంటి రూల్స్ ఏవీ మారలేదని తెలిపారు. గ్లోబల్ ట్రీ ఫౌండర్ శుభకర్ మాట్లాడుతూ అమెరికా యూనివర్సిటీలలో చదువుకోవాలని విద్యార్థులు తొలిసారి వీసా ఇంటర్వ్యూలకు హాజరవుతున్న విద్యార్థులు కొన్ని మెళకువలు, కొంత సబ్జెక్ట్ నాలెడ్జ్‌తో వీసాలను సులభంగా పొందవచ్చునిన అన్నారు. వీసా పొందేందుకు అవసరమైన మెళకువలను కూడా ఆయన వివరించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మేకిన్ అమెరికా నినాదం వల్ల వేలాది మంది మన విద్యార్థులకు సైతం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ సందర్భంగా వందకుపైగా ప్రఖ్యాత యూనివర్సిటీల ప్రతినిధులతో విద్యార్థుల సందేహాలు నివృత్తి చేస్తున్నట్లు గ్లోబల్ ట్రీ సీఈవో శ్రీకర్ తెలిపారు. ఏ యూనివర్సిటీల్లో స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నారో, వసతులు, అందిస్తున్న కోర్సుల గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## ప్రతిక్షణం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజల సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని, ప్రతిక్షణం ప్రజా సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నాని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద రోజువారీ కార్యాచరణలో భాగంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరికీ ప్రతి రోజు అందుబాటులో ఉంటూ అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. సమస్యలు లేని కాలనీలు బస్తీలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి

### జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు పిలుపు






హైదరాబాద్, మేజర్‌న్యూస్: శుక్రవారం హైదరాబాద్ విద్యానగర్‌లో అక్షర స్పెషల్ స్కూల్ నందు బ్యాంక్ ఆఫ్ బరోడా ఆదర్శనగర్ బ్రాంచ్ చిక్కడపల్లి వారు దివ్యాంగుల పిల్లలకు పుస్తకాలు స్కూల్ బ్యాగులు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు, సలహాదారు క్రోసూరి సుబ్బారావు, బ్యాంకు మార్కెటింగ్ మేనేజర్ వేణు, సాంబశివరావు సంస్థ అధ్యక్షురాలు రమాదేవి పాల్గొని సుమారు 30 మంది దివ్యాంగుల పిల్లలకు పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో వెనకబడ్డ వర్గం దివ్యాంగుల వర్గం అని, వారి సంక్షేమం కొరకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. శుక్రవారం పుస్తకాలు స్కూల్ బ్యాగులు, పెన్సిల్స్, దుప్పట్లు పంపిణీ చేసిన బ్యాంక్ ఆఫ్ బరోడా ఆదర్శనగర్ బ్రాంచ్ చిక్కడపల్లి వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. సమాజంలో అందరిలాగా హక్కులు సాధించుకోవడంలో ముందుండాలని, రాజకీయ రంగంలో కూడా దివ్యాంగులకు అన్ని పార్టీలు సమాన అవకాశాలు కల్పిస్తూ తగును చర్యలు తీసుకోవాలని కోరారు. దివ్యాంగులకు దక్కవలసిన డబుల్ బెడ్ రూములు, లోన్లు తరతర పథకాలను కచ్చితంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఆనంద్ బాబు గౌడ్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : బోయినపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నియమితులైన ఆనంద్ బాబు గౌడ్ ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించి హార్ధిక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు
వినోద్ యాదవ్, వెంకటేష్, షకీల్, షేక్ జాన్ బీ, భాగ్యరాణి తదితరులు మాట్లాడుతూ.. బోయినపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఆనంద్ బాబు గౌడ్ నియమితులు కావడం సంతోషకరమన్నారు.ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొంది ప్రజలకు తన సేవలందించాలని వారు ఆకాంక్షించారు. ఆయనకు,ఈ పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సహకరించిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావులకు కాంగ్రెస్ నాయకులు
కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మందభాస్కర్, చందూ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## బంజారా సేవా సంఘం వార్షికోత్సవాలు

బాలాపూర్ మేజర్ న్యూస్( జనవరి 31):పలు ప్రాంతాలలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాములు నాయక్ ఆధ్వర్యంలో సచివాలయం దగ్గర ప్రతి తండాలోనూ ప్రతి కాలనీలోనూ బంజారాలు ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జెండా కార్యక్రమాన్ని ఆవిష్కరించమని పిలుపు మేరకు అదేవిధంగా బంజారాలు బంజారా జాతి గొప్పతనం చాటి చెప్పేలా అన్నారు. దేశవ్యాప్తంగా బంజారాలు కోరుతున్న ప్రధానమైన డిమాండ్లు ఎనిమిదవ షెడ్యూల్ గోరు బోలిని చేర్చాలని ఢిల్లీలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మహారాజు జయంతిని అంగరంగ వైభవంగా జరుపాలి

# హాక్ టు ది ఫ్యూచర్'లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు

- స్థానిక సమస్యలపై పరిష్కారాలు చూపిన యువ ఆవిష్కర్తలు




హైదరాబాద్, మేజర్ న్యూస్:క్వెస్ట్ అలయన్స్ ఐదు రోజుల హ్యాకథాన్ 'హాక్ టు ద ఫ్యూచర్: ఇన్నోవేటింగ్ ఫర్ పార్టిసిపేటరీ ఫ్యూచర్స్' బెంగళూరులోని క్వెస్ట్ లెర్నింగ్ అబ్జర్వేటరీ (క్యూఎల్ఓ)లో విజయవంతంగా ముగిసింది. ఈ హ్యాకథాన్కు ఆంధ్రప్రదేశ్, గుజరాత్, జార?ండ్, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల నుంచి 57 మంది హాజరయ్యారు. ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు జరిగింది. ఈ కార్యక్రమం సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, సమస్యా పరిష్కార సామర్థ్యాలను పెంపొందించేందుకు వేదికగా మారింది. భిన్న భాషా నేపథ్యాలున్న యువతీ యువకులు కొత్త సాంకేతికతను అన్వేషించి.. తమ ప్రతిభను మెరుగుపర్చుకున్నారు. ఈ ఐదు రోజుల ఏఐ, ఎల్ఓటీ, సస్టైనబుల్ టెక్నాలజీలను సమగ్రంగా వినియోగించి తమ ప్రోటోటైప్లను అభివృద్ధి చేసుకున్నారు. ఈరోజు జరిగిన గ్రాండ్ షోకేస్ లో విద్యార్థులు తమ పరిష్కారాలను గౌరవనీయమైన న్యాయనిర్ణేతల ముందు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్కు చెందిన ఏపీఎంఎస్ మట్టం సరియపల్లి, కేజీబీవీ పొన్నాడ, శ్రీకాకుళం జిల్లా నుంచి పాల్గొన్న పది మంది విద్యార్థులు సమాజంలో ఎదురవుతున్న వాస్తవ సమస్యలకు పరిష్కారాలు రూపొందించి రాష్ట్ర ఖ్యాతిని పెంచారు. హ్యాకథాన్లో తమ ఆలోచనలను మెరుగుపర్చుకొని జ్యూరీ ముందు తమ ప్రాజెక్టులు సమర్పించారు. ఆంధ్రప్రదేశ్లో 2019 నుంచి స్టెమ్ విద్యలో తమ కార్యక్రమాల ద్వారా క్వెస్ట్ అలయన్స్ 137 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 60,000 మంది విద్యార్థులకు చేరువైంది. 500 మందికి పైగా ఉపాధ్యాయులకు కంప్యూటేషనల్ ట్రైనింగ్, 21వ శతాబ్దపు నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చింది. ఈ ఏడాది సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ), ఆంధ్రప్రదేశ్ తో ఒప్పందం కుదుర్చుకొని, రాష్ట్రంలో ఏఐ పాఠాలను ప్రారంభించాలని నిర్ణయించింది. ఇది విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు విస్తరిస్తుంది. ఏపీఎంఎస్ మట్టం సరియపల్లి విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ పశువుల కోసం మానిటరింగ్ పరికరం.. ఇది శక్తివంతమైన వేర్బుల్ బ్యాండ్. ఇది ఆవుల మెడకు పెట్టి వాటి ఆరోగ్యం, కదలికలను ట్రాక్ చేయడానికి వీలు కల్పిస్తుంది. పశువులు మంద నుంచి తప్పిపోయి అనారోగ్యానికి గురికావడం వల్ల గ్రామీణ జీవనోపాధికి కలిగే నష్టాన్ని గమనించిన విద్యార్థులు ఎల్ఓటీ టెక్నాలజీని ద్వారా తమ వ్యవసాయ సముదాయానికి ఉపయుక్తమైన పరిష్కారాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్, మట్టం సరియపల్లికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని ఆర్య పాణిగ్రాహి మాట్లాడుతూ మా మెంటార్లు మా ప్రోటోటైప్లను మెరుగుపరచడంలో మాకు మార్గనిర్దేశం చేశారన్నారు. ఐటీ శిక్షకుడు ఒరియా సత్యనారాయణ మాట్లాడుతూ దీని తర్వాత విద్యార్థులలో నేర్చుకునే ఆసక్తి విపరీతంగా పెరిగిందన్నారు. ఇప్పుడు సమస్యలను అధిగమించేందుకు మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు వస్తున్నారని చెప్పారు.

# కుష్టు వ్యాధిని నిర్మూలిద్దాం...




ముషీరాబాద్/ రవీంద్రబాద్ మేజర్ న్యూస్ :సంచాలకలు, ప్రజా ఆరోగ్యం కుటుంబ సంక్షేమ కార్యాలయములో నిర్వహించిన స్పర్శ లెప్రొసి అవగాహనసదస్సులో డాక్టర్ బి. రవీంద్ర నాయక్ గారు మాట్లాడుతూ తెలంగాణ స్టేట్లో జాతీయ కుష్టు నిర్మూలనా కార్యక్రమములు విరివిగా జరిగినందున 1983 సంవత్సరములో బహుళ ఔషద చికిత్స ప్రారంభమయ్యేనాటికి రాష్ట్రములో వ్యాధిగ్రస్తుల తీవ్రత ప్రతి పదివేలమంది జనబాలలో 106 కాగా అదినేడు 0.44 కు తగ్గి, తెలంగాణ స్టేట్ , కుష్టు వ్యాధి నిర్మూలనలో పురోగతిచెంది కుష్టువ్యాధిని ఎలిమినేట్ (దూరము) చేస్తున్న స్టేట్ గా 2005వ సంవత్సరమునుండి నేటివరకుగుర్తింపు పొందడమే కాక ఆగుర్తింపును అలాగే నిలబెట్టుకుంటునే ఉన్నది. అందుకు కృషి చేసిన సిబ్బందిని కొనియాడరు.డాక్టర్ డి. జాన్ బాబు స్టేట్ లెప్రొసి ఆఫీసర్ మాట్లాడుతూ స్టేట్ లో కుష్టు వ్యాధి నిర్మూలనా కార్యక్రమవిధులు: ముఖ్యముగా కుష్టు వ్యాధిగ్రస్తులను కనుగొని వారికి ఉచిత బహుళ ఔషద చికిత్స అందజేయడము, వ్యాధిగ్రస్తులలో అంగ వైకల్యనిర్మూలన - పునరావాసం కోసం వైద్యపరమైన చెర్యలుచేపట్టడం, అందుబాటులో యున్న మానవ వనరులలో శిక్షణ (ట్రైనింగ్) ద్వారా నైపుణ్యత పెంచుట, సరిఅయిన సమాచారం, ఆరోగ్య విద్యా విజ్ఞానము, పెద్దఎత్తున ప్రచారము ద్వారా అవగాహనా కార్యక్రమాలు చేపట్టడమువలన ఈపురోగతి సాదించమని అన్నారు.

రాష్ట్రములో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఉప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ప్రభుత్వ ఆసుపత్రిలలో, ఏరియా ఆసుపత్రిలలో, జిల్లా ఆసుపత్రిలలో, భోధన ఆసుపత్రిలలో (టీచింగ్ హాస్పిటల్స్ లో )వ్యాధిగ్రస్తులకు ఉచిత చికిత్స, సేవలు మరియ కౌన్సిల్లింగ్ ఇవ్వడము జరుగుచున్నది అన్నారు. ఈ కార్యక్రమంలో డా. జి డి నాయుడు సెక్రెటరీ హిందూ కుస్ట్ నివారన్ సంఘ్, డాక్టర్ ప్రదీప్ కుమార్, వనిత పారా మెడికల్ ఆఫీసర్, ఫిజియో థెరపిస్ట్ పార్థసారథి, డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్స్ రాధా కిషన్,జి. వి రమణ, అనిత, రమేష్ నాయక్, సకలా రెడ్డి, లింగ్య నాయక్ , దేవిసింగ్, జ్యోతి బాయి, ధరణి కుమార్, రవీందర్ రెడ్డి, జాఫర్, నరసింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు మెడికల్ అండ్ తెలంగాణ గజెటెడ్ ఫోరం అధ్యక్షులు శ్రీనివాసులు, కార్యదర్శి సునిల్ పాల్గొన్నారు కుష్టు వ్యాధిగ్రస్తులను అక్కున చేర్చుకుంటాము కుష్టు వ్యాధిని అంతమొందిస్తాము అని ప్రతిజ్ఞ చేశారు

## గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ దంపతుల హౌస్ అరెస్ట్ ...



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా ఆసుపత్రిని నిర్మాణాన్ని వ్యతిరేకించడంతో గన్ ఫౌండ్రీ కార్పొరేటర్ దంపతులు డాక్టర్ సురేఖ, ఓం ప్రకాష్ భీశ్వ లను అబిడ్స్ పోలీసులు శుక్రవారం హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హిట్లర్ కంటే ఘోరంగా, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను మించి సాగుతుందని ధ్వజమెత్తారు. పౌర హక్కులను గౌరవిస్తానని ఏడో గ్యారెంటీగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హామీ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని చెప్పారు. ముందస్తు అరెస్టులతో ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఆసుపత్రికి శంకుస్థాపన చేయడం గర్హనీయమని వెల్లడించారు. ఆస్పత్రి నిర్మాణాన్ని గోషామహల్ బిజెపి పార్టీ నాయకులతో కలిసి అడ్డుకొని తీరుతామని పేర్కొన్నారు.

## సన్ఫీస్ట్ తాజా బిస్కెట్ బ్రాండ్ 'వావ్జర్స్' విడుదల


హైదరాబాద్,మేజర్ న్యూస్ : బిస్కెట్ల విభాగంలో వినియోగదారులకు విభిన్నమైన ఇంద్రియ అనుభవాలను తీసుకురావడానికి ప్రసిద్ధి చెందిన ఐటిసి యొక్క సన్ఫీస్ట్, దాని తాజా ఆవిష్కరణ - సన్ఫీస్ట్ వావ్జర్స్ ను విడుదల చేసింది. క్రంచీనెస్ మరియు ఆహ్లాదకరమైన రుచుల అసమానమైన మిశ్రమంతో క్రాకర్ విభాగాన్ని పునర్నిర్వచించడానికి రూపొందించబడిన సన్ఫీస్ట్ వావ్జర్స్ స్నాక్ టైమ్ను పునర్నిర్వచించడానికి మరియు రుచికరమైన క్రాకర్ విభాగానికి తీపి, ఆహ్లాదకరమైన మలుపును తీసుకురావడానికి సిద్ధమైంది. క్రాకర్లలో వినియోగదారుల ప్రాధాన్యతను నడిపించే కీలక అంశాలలో 'క్రంచీనెస్' ఒకటిగా నిలిచింది. సన్ఫీస్ట్ వావ్జర్స్ అసాధారణమైన 14-లేయర్ పరిపూర్ణమైన క్రాకర్ డిజైన్ను కలిగి ఉంది. ఇది అసాధారణమైన క్రిస్పీనెస్ మరియు ఆహ్లాదకరమైన ఆకృతిని అందిస్తుంది. సాంప్రదాయ రుచుల కు భిన్నంగా , సన్ఫీస్ట్ వావ్జర్స్ రెండు రుచికరమైన వేరియంట్లను పరిచయం చేసింది. అవి చీజ్ క్రీం ఎన్రోబ్డ్ క్రాకర్ మరియు లెమన్ క్రీం ఎన్రోబ్డ్ క్రాకర్. ఈ వైవిధ్యమైన రుచులు, అదనపు ఆనందం కోసం చక్కెర చిలకరించడం మరియు 14 క్రిస్పీ లేయర్లతో కలిపి, నిజంగా బహుళ రుచుల అనుభవాన్ని అందిస్తాయి, ఇది తమ కుటుంబాలకు ఆహ్లాదకరమైన విందులు కోరుకునే గృహిణులు మరియు ప్రయాణంలో ఆనందాల కోసం చూస్తున్న యువకులకు ఆకర్షణీయంగా ఉంటుంది.

ఈ విడుదలకు అనుబంధంగా, బ్రాండ్ విప్లవాత్మక చిరుతిండి యొక్క సారాంశాన్ని సంగ్రహించే ఉత్తేజకరమైన కొత్త ప్రకటన ప్రచారాన్ని కూడా ప్రారంభించింది. 'ఇస్కే హర్ బైట్ మే హై వావ్!' అనే ట్యాగ్లైన్తో ఈ టివిసి ఓగిల్వీ ద్వారా నేపథ్యీకరించబడింది.

తాజా ఆవిష్కరణపై ఐటిసి లిమిటెడ్లోని బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీ అలీ హారిస్ షేర్ మాట్లాడుతూ , "సన్ఫీస్ట్ వావ్జర్స్ కేవలం స్నాక్ కంటే ఎక్కువబీ ఇది ప్రీమియం క్రంచ్ను ఆకర్షణీయమైన, పసందైన రుచులతో కలిపే ఇంద్రియ అనుభవం. ఈ ఆవిష్కరణతో, మేము క్రాకర్ విభాగంలో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తున్నాము మరియు అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలను తీరుస్తున్నాము" అని అన్నారు.

ఓగిల్వీ సౌత్ చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్ పునీత్ కపూర్ మాట్లాడుతూ " పుడ్డింగ్ యొక్క రుచి - లేదా ఈ సందర్భంలో, క్రాకర్ యొక్క రుచి, దానిని ఆస్వాదించడం ద్వారా మాత్రమే అవగతమవుతుంది. "వావ్జర్స్" ను ఆస్వాదించండి. ఈ క్రాకర్ ఉత్కంఠభరితమైన అనుభవాలను అందిస్తుంది, ఆచరణాత్మకంగా తనదైన స్వంత స్క్రిప్ట్ను రాస్తోంది. 14 క్రిస్పీ, ఫ్లేకీ లేయర్లు మరియు మీ రుచి మొగ్గలను ఆకట్టుకునే చీజీ రుచితో, ఇది కేవలం చిరుతిండి కాదుబీ ఇది ఒక భావోద్వేగం. సహజంగానే, ఈ కొత్త సృష్టి వలె మాకు ఒక అద్భుతమైన ఆలోచన అవసరం. కాబట్టి, మేము అన్ని విధాలుగా ప్రయత్నించాము - క్రాకర్ యొక్క అత్యున్నత రుచి ప్రొఫైల్కు సరిపోయేలా జీవితానికి అతి పెద్ద ప్రాతినిధ్యం వహించేలా తీర్చిదిద్దాం. ఎందుకంటే వావ్జర్స్ విషయానికి వస్తే, సూక్ష్మత అనేది మెనూలో లేదు" అని అన్నారు.సన్ఫీస్ట్ వావ్జర్స్ ప్రస్తుతం తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ మరియు గుజరాత్లలో అందుబాటులో ఉంది, తరువాత దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించబడుతుంది. ఈ ఉత్పత్తి జనరల్ ట్రేడ్, మోడరన్ ట్రేడ్, క్విక్-డెలివరీ ప్లాట్ఫామ్లు మరియు ఐటిసి స్టోర్లలో రెండు అనుకూలమైన పరిమాణాలలో అందుబాటులో ఉంటుంది: రూ. 5 ధర లో 16గ్రా ప్యాక్ మరియు రూ. 60 ధర లో 128గ్రా ప్యాక్ లభిస్తుంది.

## 3న సీతారామారావు రచన 'విచిత్రాలు' పుస్తకావిష్కరణ మానస కార్యదర్శి రఘుశ్రీ



ముషీరాబాద్,మేజర్న్యూస్ : శ్రీమానస ఆర్ట్ థియేటర్స్,జీయస్ఆర్,ఫ్రెండ్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో 'విచిత్రాలు'గ్రంథావిష్కరణ సభ ఈనెల 3న త్యాగరాయగానసభలో ఆదివారం సా.5గం.లకు నిర్వహిస్తున్నారు. ' నా కోసమే నీవున్నదీ..'శీర్షికన ఈ సందర్భంగా సినీసంగీత విభావరి ఉంటుంది.గట్టుపల్లి సీతారామరావు రచించిన పుస్తకం ఇది.నేటినిజం పత్రిక సంపాదకులు బైసదేవదాసు,ఆచార్య టి.గౌరీశంకర్(పూర్వ రిజిస్ట్రార్ , తెలుగు విశ్వవిద్యాలయం). బండారుపల్లి రామచంద్రరావు మానస అధ్యక్షులు, డా.లలిత వాణి,కీర్తిపురస్కార గ్రహీత , సంస్థ కార్యదర్శి రఘుశ్రీ, జీయస్ఆర్,ఫ్రెండ్స్ ఈవెంట్స్ కార్యదర్శి పుస్తకరచయిత సీతారామారావులు ఈ వేడుకలో పాల్గొంటారు. ఈమేరకు మానస రఘుశ్రీ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ఈ గ్రంథాన్ని రఘుశ్రీకి అంకితమిస్తున్నట్లు రచయిత సీతారామారావు తెలిపారు.

# తోట సేవలు గొప్పవి




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తోట సత్యనారాయణ గ్రంధాలయ ఉద్యోగి ఉద్యోగవిరమణ చేశారు.చిక్కడపల్లి సిటీ సెంట్రల్ లైబ్రరీలో రిటైర్మెంట్ ఫంక్షన్ జరిగింది..లైబ్రరీ ఉద్యోగులు ఈ వేడుక లో పాల్గొని సత్యనారాయణ సేవలను కీర్తించారు.చైర్మన్ ఉపేందర్ రెడ్డి కార్యదర్శి పద్మజ ఉద్యోగులు పాల్గొని తోటను సత్కరించారు.తోట సేవలు గొప్పవన్నారు.

# జాతిపితకు ఘన నివాళులు



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.

మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి గాంధీ పార్క్ లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మ గాంధీ దేశ స్వాతంత్ర్య కోసం శాంతియిత మార్గంలో చేసిన పోరాటం స్ఫూర్తి దాయకమన్నారు. గాంధీ బోధనలు, చూపిన మార్గం ఆచరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షకీల్, షేక్ జాన్ బీ , భాగ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: సామాజీక బాధ్యతగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హెచ్.ఎం.డి.ఏ. గ్రౌండ్స్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో రోడ్డు భద్రత అవగాహన నెక్లెస్ రోడ్‌నుంచి ప్లాజావరకు నిర్వహించిన వాక్‌థన్ కార్యక్రమంకు ఆయన జెండా ఊపి ప్రారంభించి,ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రహదారి భద్రత మనందరి బాధ్యతఅని, సామాజీక బాధ్యతగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని,రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రహదారి భద్రతను పాధ్యాంశంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించి,తమ ప్రాణాలతోపాటు ఇతరు ప్రాణాలు రక్షించాలన్నారు. జనవరి,1వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు హెల్మేట్ ధరించి ఈ వాగథన్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. సుమారు 15లక్షలమంది విద్యార్థులను ప్రజలను భాగస్వామ్యంచేసి,33 జిల్లాల్లో ఆనేక కార్యక్రమాలు చేసిన రవాణా శాఖ అధికారులకు మంత్రి అభినందించారు. రాష్ట్రంలో ఏక్కడైతే ప్రమాదాలు జరిగే ప్రాంతాలు బ్లాక్ స్పాట్స్ ప్రాంతాలుగా గుర్తించి,వాటిని తొలగించి అక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్ర రవాణా శాఖ కమీషనర్ సురేంద్రమోహన్ ప్రసంగిస్తూ జాతీయ రహదారి భద్రతా-2025 మాసోత్సవాలు గతంలో ఏప్పుడు లేనివిధంగా 33 జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారని ఆయన గుర్తు చేశారు. రోడ్డు భద్రత మాసోస్తావం పండుగలాగా జిరగిందని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల మంది భాగస్వామ్యం అయ్యారన్నారు. దేశంలో వేరే రాష్ట్రాల్లో పోలిస్తే, తెలంగాణలోనే బాగా చేయడం జరిగిందన్నారు. దేశంలో 2024 సంవత్సరంలో 5లక్షల70వేల రహదారి ప్రమాదాలు జరిగాయని,ఒక లక్ష68,491 మరణాలు సంభవించాయని,4,43,366 మంది గాయాలపాలయ్యారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి సేఫ్ డ్రైవర్స్ కార్యక్రమాన్ని 4 ఈ తెలంగాణలో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, ప్రతి స్కూల్‌లో ట్రాఫిక్ చిల్డ్రన్ ఆవేర్‌నెస్ పార్క్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్ యాదవ్,ఏమ్మెల్సీ బి. వెంకట్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, కార్పొరేటర్ విజయారెడ్డి, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరి వికాస్ రాజ్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,రవాణా శాఖ జాయింట్ కమీషనర్లు ,ఏన్.సి.సి.,ఎన్.వై.కె. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గాయకుడు గద్దర్ 77వ జయంతి



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ : ఐగుమ్మడి విఠల్ రావు (గద్దర్) 77 వ జయంతి ఉత్సవాలు రవీంద్రభారతి లో రోజంతా ఘనంగా జరిగాయి. గద్దర్ ఫౌండేషన్ తెలంగాణ కల్చరల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి బీ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బీ కల్చరల్ మినిస్టర్ జూపల్లి క్రిష్ణారావు బీ మంత్రి పొన్నం ప్రభాకర్ బీవిమల గద్దర్‌బీ గద్దర్ ఫౌండేషన్ సూర్య కిరణ్: ప్రొ. ఘంటా చక్రపాణి: అల్లం నారాయణ సీనియర్ సంపాదకులు బీజర్నలిస్ట్ కే.శ్రీనివాస్ బీడాక్టర్ జీవీ వెన్నెల బీకంచె ఐలయ్యబీ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న. .తదితరులు అతిథులుగా పాల్గొన్నారు.

# ప్రోత్సాహంతోనే విద్యార్థుల ప్రతిభ సాధిస్తారు





హయత్ నగర్, మేజర్ న్యూస్: విద్యార్థులను ప్రోత్సహిస్తే అన్ని రంగాల్లో రాణిస్తారని హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ పి.ఇందిరా అన్నారు. శుక్రవారం పాఠశాలలో అగస్త్య ఫౌండేషన్ సహకారంతో ఇన్నోవేషన్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు వినూత్న ఆలోచనలతో కొత్తకొత్త సైన్స్ మోడల్స్‌ను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులు భవి ష్యత్ లో సైంటిస్టులుగా ఎదిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఆగస్త్య ఫౌం డేషన్ కోఆర్డినేటర్ నరేశ్ నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించడం మన అందరి బాధ్యత


## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : రోడ్డు భద్రత నియమాలు పాటించడం మన అందరి బాధ్యత అని, రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం వల్ల కుటుంబానికి కలిగే నష్టాన్ని ఎవరు పూడ్చలేరని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తెలిపారు. శుక్రవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా మేడ్చల్ రవాణా శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ సైకిల్ లిస్ట్ గ్రూప్, ది రాయల్ క్లబ్ ఆఫ్ రైడర్స్ గ్రూప్ సభ్యుల భాగస్వామ్యంతో పేట్ బషీరాబాద్ లోని రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించినప్పుడే మనము సురక్షితంగా గమ్యానికి చేరుకోగలమని, తద్వారా మనతోపాటు మన కుటుంబము సంతోషంగా ఉండవచ్చన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల్లో భాగంగా వాహనాన్ని నడిపేటప్పుడు సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని, మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో వాహనాన్ని నడపవద్దని అన్నారు. ఇటీవల కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో అత్యధికులు యువకులేనని క్షణికావేశంతో వాహనాలను వేగంగా నడిపినట్లయితే ప్రమాదాలకు గురై కన్నవారికి బాధను మిగల్చవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి, జిల్లా రవాణా అధికారి రఘునాథన్ గౌడ్, అల్వాల్ ట్రాఫిక్ సీఐ నాగరాజు, ఎంవీఐ సాధుల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, శ్రీనుబాబు, శిల్పా, ఉమా, శ్రీకాంత్ రెడ్డి, హైదరాబాద్ సైకిల్ లిస్ట్ గ్రూప్ సైక్లిస్ట్ రవీందర్, బైక్ రైడర్ జై భారతి, రవాణా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత బాగుంటే దేశం బాగుంటుంది : ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : యువత బాగుంటే దేశం బాగుంటుందని, యువత ప్రగతిపథంలో దూసుకెళ్తే దేశం అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలబడుతుందని, నేటి యువత స్వయం ఉపాధి వైపు మొగ్గుచూపుతున్నారని ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ అన్నారు. శుక్రవారం 132 జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డి.ఎస్.టెక్నాలజీస్ ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగకల్పనలో భాగంగా ఏర్పాటు చేసిన డి.ఎస్.టెక్నాలజీస్ రానున్న రోజుల్లో మరింత మంది యువతకు ఉపాధిని కల్పించే విధంగా అభివృాఎద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, అడ్వకేట్ అద్దంకి వెంకటా చారి, దూదిమెట్ల క్రిష్ణ యాదవ్, నాయకులు అనిల్, కాలే నగేష్, గణేష్, నగేష్, కుంటి మల్లేష్, మల్లేష్, ఐటీ శ్రీనివాస్, ప్రసాద్, డిఎస్. టెక్నాలజీస్ అడ్మిన్ ఇంచార్జ్ దూదిమెట్ల నీరజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలం పరిరక్షణకు చర్యలు తీసుకోండి

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ప్రజల అవసరాల కోసం ఉపమోగించుకోవాల్సిన ప్రభుత్వం స్థలాన్ని క్యాష్ చేసుకోవాలని చూస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు ఆ స్థలం పరిరక్షణకు వెంటనే ప్రహారిగోడ లేక ఫెన్సింగ్ ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని డివిజన్ పరిధిలోని మహాత్మనగర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు శుక్రవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బస్తీ కమిటీ అధ్యక్ష్యులు ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ 1996లో ఆనాటి ప్రభుత్వం సర్వే నిర్వహించి ఇండ్లు లేనివారికి మహాత్మానగర్‌లోని సర్వే నెంబర్ 127లో పేద ప్రజలకు ఫామ్ డీ పట్టాలు అందజేశారు. పట్టాలు అందజేసిన మహాత్మానగర్ లేఅవుట్ కాకుండా ప్రక్కన ఉన్న ప్రభుత్వ కాళీ స్థలంపై కొందరు దృష్టి సారించి పాత పట్టాల పేర్లపై ఆ స్థలాన్ని కాజేయాలని ప్రయత్నిస్తున్నారు. వీరి ఆగడాలకు అడ్డు కట్ట వేయడంతో పాటు కాళీ స్థలానికి వెంటనే ప్రహారి గోడ నిర్మాంచాల్సిన అవసరముందని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు ఆనంద్ కుమార్ తెలిపారు.